పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం కృష్ణచంద్రపురం ఎంపీపీ పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో ముందుగా ఉపాధ్యాయుల హాజరు పట్టీని పరిశీలించారు. అనంతరం అకాడమిక్ రికార్డ్స్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలపై చదివించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. అలాగే సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ టీఎల్ఎం అంశంపై సెమినార్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా రాష్ట్రంలో రక్తాన్ని పారిస్తున్నారు

- ప్రస్తుత పాలన హత్యలు అత్యాచారాలు దోపిడీలు
- ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా ఇచ్చిన హామీలు అటకెక్కినట్టే
- రాష్ట్రంలో శాంతిభద్రతల కరువు - మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్రంలో హత్యలు, హత్య ప్రయత్నాలు, హత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల ధ్వంసం ఇది ఈరోజు రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అందిస్తున్న కొత్త పాలన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా రక్తాన్ని పారి స్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినే ని సీతారాం విమర్శించారు. ఆమ దాలవలస తన నివాసంలో పత్రి కా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం వచ్చి 45 రోజులు రోజుల్లో 35 హత్యలు 3%శీ%5 హత్య ప్రయత్నం 20 అత్యాచారాలు ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి, ఇప్పటికైనా నర మేధం ఆపి శాంతి భద్రతలను నెలకొల్పాలని ఆయన హితవు పలికారు. చిత్తూరు జిల్లా పుంగ నూరులో ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డి మాజీ ఎంపీ రెడ్డప్ప ఇల్లపై దాడి చేసి వారి వాహనాలు నిప్పు పెట్టి ధ్వంసం చేశారని ఇది ఎంత వరకు సమంజసం అని నిలదీ శారు. వినుకొండలో మైనార్టీ యువకుడు రషీద్ ను నడిరోడ్డుపై నరికి చంపి రాక్షస పాలన సాగిస్తు న్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతి భద్రతపై దృష్టి పెట్టండి అని హిత వు పలికారు. ప్రజలు పాలించండి అని అధికారమిస్తే రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారని ఎద్దే వ చేశారు. ప్రభుత్వాన్ని ఎప్పుడు ఒకరే పాలించారని హెచ్చరించా రు. ప్రజలు మీరు ఇచ్చిన మేని ఫెస్టోని నమ్మి ఓట్లు వేసి గెలిపిం చాలని ఆ హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన అన్నారు. ప్రసంగాలతో ఊదరగొట్టి ప్రజలకు అందించా ల్సిన పథకాలను మూలపేటలో ఎంతవరకు సమంజసం ఉన్నా రు. జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కులం మతం పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన మొనగాడు మగాడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని ఎరువులు విత్త నాలు పూర్తిస్థాయిలో అందించ లేదని వచ్చిన అరకోర విత్తనాలు ఎరువులు స్థానిక నాయకుల ఇళ్లల్లో వేసుకొని పసుపు కండు వా వేసుకున్న వారికి అందిస్తు న్నారని విమర్శించారు. రైతుకు అందవలసిన పంటసాయం అందక ఎదురుచూస్తున్నారని వాటిపై దృష్టి పెట్టి పంటసాయం అందించాలని ఆయన కోరారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అటకెక్కిం చినట్టే అని ఆయన విమర్శించారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు చదివితే అంత మంది పిల్లలకు 15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఒక్కరికే ఇస్తామని ప్లేట్ పిరా యించారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజల మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగిం చుకొని ప్రజలకు మేలు చేయాల ని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో దుంపల శ్యామల రావు అల్లం శెట్టి ఉమామహేశ్వరరావులు వున్నారు.

పూణేలో రాపాకపుట్టుగ వలస కూలీ మృతి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాపాకపుట్టుగ గ్రామానికి చెందిన వలస కూలీ మామిడి. క్రిష్టారావు (45) అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం పుణేలో పేపర్ మిల్లులో పని చేస్తున్నాడని, రెండు రోజుల క్రితం పూణేలో ఇంటి వద్ద బీపీ వచ్చి పడిపోగా తోటి కార్మికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. భార్య,పిల్లలు రోధిస్తున్నారు. గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి.

బింగి కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాల వలస నియోజకవర్గం చిన్న లంకాం గ్రామంలో బింగి పెంటమ నాయుడు కుటుంబాన్ని పరా మర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం. గ్రామంలో బింగి పెంట మనాయుడు కోడలు బింగి ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబాన్ని సోమవారం మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శించారు. మృతికి గల కారణాన్ని అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆయ న తో పాటు వైఎస్ఆర్ పార్టీ నా యకులు ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు సర్పంచు లు కాగితపల్లి జగన్ వేగి రాజారా వు బురి శ్రీరామ్ మూర్తి పప్పల వెంకటరమణ బెజ్జి పురపు అప్ప లనాయుడు సిరిపురపు శ్రీను స్థా నిక నాయకులు బింగి కృష్ణ సింహాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నా స్థలం నాకు ఇప్పించి న్యాయం చేయండి

విశాలాంధ్ర - పలాస : మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన నందిగాం తాతారావు తన స్థలం ను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, నా స్థలం నాకు ఇప్పించి న్యాయం చేయాలని పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం తన కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నందిగాం తాతారావు మాట్లాడుతూ పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మాణం చేపడుతున్న ఆఫ్షోర్ రిజర్వాయర్ లో నా భూములు కోల్పోయానని, ఆ భూములకు సంబంధించి నష్టపరిహారం కోసం నానా అవస్థలు పడి వచ్చిన నష్టపరిహారంతో నర్సిపురం సర్వే నెంబర్ 149/10లో 2500 చదరపు గజాలు అప్పట్లో రూ. 10 లక్షలకు (సబ్ రిజిస్ట్రార్ 3587/2018) స్థలాన్ని కొనుగోలు చేశానని చెప్పారు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన చిన్నబడాం గ్రామానికి చెందిన కె.రామకృష్ణ కె.ప్రసాద్, కె.గోవింద్ పాటు మరో మహిళ తన స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేసారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు వారికి చూపించినా దౌర్జన్యానికి పాల్పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో భరత్ నాయక్ కాళ్ళు పై పడి మొరపెట్టుకున్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. అనంతరం ఆర్డీవో భరత్ నాయక్, కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో బాధితుల గోడు విని న్యాయం చేయాలని సిఐ విజయానంద్ కు ఆదేశించారు.

వివిధ పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం వివిధ ప్రాథమిక పాఠశాలల్లో ఉన్నత పాఠశాలల్లో సోమవారం శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. సారవకోట జిల్లా పరిషత్ హై స్కూల్లో కారడసింగి, జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలల్లో పలువురు విద్యార్థిని విద్యార్థులు విద్యాబోధనకు సంబంధించి పలువస్తు సామాజిక అక్షరమాలలను తయారు చేశారు. ఈరోజు నుండి వారం రోజుల వరకు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టవలసిన బాధ్యత ఉందని మండల విద్యాశాఖ అధికారి మధు వెంకటరమణ అన్నారు. విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాల ప్రణాళికలు వివ రించారు. ఉపాధ్యాయులు స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శి ంచడం విజ్ఞానం పెంపొ ందిస్తుందని అన్నారు. క్రీడా దినోత్సవం విద్యా ర్థుల్లో క్రీడలు శారీరిక పౌష్టవం ప్రాము ఖ్యతను తెలియజేసేందుకు క్రీడల అవసరమని ఆయన పలు పాఠశాలలో ఉపాధ్యా యులకు విద్యార్థు లకు తెలియజేశారు.

నీరు నిల్వ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : నూతనంగా పాఠశాల భవనం నిర్మించినప్పటికీ లోలెవెల్ లో నిర్మించడం వల్ల వర్షం పడితే వర్షపు నీటిలో పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండి పోతుందని దీనివల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడవలసి వస్తుందని వర్షపు నీరు నీరు నిల్వ లేకుండా చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే. మెళియాపుట్టి మండలంలో గల ముక్తాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో కురుస్తున్న వర్షాలకు నీటి నిల్వలు ఉంటుండడంతో ఈ రహదారిలో పాఠశాలకు వెళ్లవలసి వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురుస్తున్న వర్షాలకు సోమవారం నాడు పాఠశాలకు వెళ్లే రహదారి నీటితో నిండి ఉండడంతో.. విద్యార్థుల, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఈఓ దేవేంద్రరావు దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లగా ముక్తాపురం గ్రామంలో గ్రామానికి ఆనుకుని ఉన్న స్థలంలో పాఠశాల భవనలు నిర్మించడం వల్ల అవి కొంతమేరకు లోతట్టు ఆవరణలో ఉండడం వల్ల వర్షం పడితే నీరు నిల్వ ఉంటుందని అయితే ఈ వర్షపు నీటిని దారి మళ్లించేందుకు గ్రామ పెద్దలు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రత్యామ్నాయ చర్యలు చేస్తామన్నారు. ముక్తాపురంలో లోతట్టు ఆవరణలో ఉన్న ఈ రహదారిలో బడి, గుడి, పంచాయతీ కార్యాలయము, అంగన్వాడి భవనలకు రాకపోకలు సాగించేందుకు ఈ రహదారే ప్రధానమని, వర్షాలు కురిస్తే ఈ రహదారిలో ప్రతినిత్యం ఇదే సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ప్రజానీకం నిస్సహాయత వ్యక్తం చేస్తూనే, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్య పై శాశ్వత పరిష్కారం జరిగేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రతి ఒక్కరు కోరుతున్నారు.

పైడిగాం ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.17 కోట్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం పైడిగాం ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.17 కోట్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సభ్యులు కె.మోహనరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సీపీఎం ప్రతినిధి బృందం పైడిగాం ప్రాజెక్టు ప్రాంతంలో పర్య టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైడిగాం ప్రాజెక్టు ఆయకట్టు సుమారు 5వేల ఎకరాలకు నీరు అందించవచ్చని వారన్నారు. గతంలో టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలలో నిధులు కేటాయించకపోవడంతో ప్రాజెక్టు శిధిలావస్థకు చేరుకున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పైడిగాం ప్రాజెక్టు చివరి గ్రామాలైన పలాసపురం, లక్కవరం, బూరగాం, జింకిభద్ర, బెంకిలి తదితర గ్రామాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు అందకపోవడంతో నాట్లు వేయలేని పరిస్థితి అని వారు విమర్శించారు. మహేంద్రతనయ నుంచి వచ్చే నీటిలో ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 185 క్యూసెక్కుల నీరు రావాలి కానీ 40క్యూసెక్కుల నీరు కూడా ఉపయోగించు కోలేని పరిస్థితి అని వారు విమర్శించారు. ప్రాజెక్టు ఆధునీకరణ చేయకపోవడంతో నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందని విమర్శించారు. పాలకుల నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారిందని విమర్శించారు. పైడిగాం ప్రాజెక్టు పరిధిలో మూడు మండలాల్లో 70 చెరువులకు నీరు ఇవ్వవల్సి ఉంది. కాలువలు ఆధునీకరించకపోవడంతో నీరు అందడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పైడిగాం ప్రాజెక్టుకి నిధులు కేటాయించి ఆధునీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఎం మండల కన్వీనర్ సంగారు లక్ష్మీనారాయణ మరియు జయరాం, రామచంద్ర, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హోమ్ సేవలకు శ్రీకారం

పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.విశ్వనాథ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సేవలు విస్తృతం చేస్తామని నూతన కె.ఎన్.వి.దుర్గారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సంస్థ నూతన కార్యవర్గం స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.విశ్వనాథ్, నూతన అధ్యక్ష్యులను అందరికీ పరిచయం చేస్తూ, సేవలు విస్తృతం కావాలని అన్నారు. రోటరీ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం నూతన అధ్యక్ష్యులు కె.ఎన్.వి.దుర్గారావు, సెక్రటరీగా కె.నాగేశ్వరరావులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన అధ్యక్ష్యులు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఒక ఓల్డ్ ఏజ్ హోం భవనాన్ని నిర్మించి, సేవలందిస్తామన్నారు. ప్రముఖులకు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి. రజనీకాంత్, డా.కె.సోమేశ్వర రావు, వి.వి.గోవింద రాజులు,వై. మురళీ మోహన్ రావు, కోరాడ.హరిగోపాల్, ఎం.నాగేశ్వం రావు, బి.భరత్ భూషణ్, ఏ.రఘు, వాకర్స్ క్లబ్ ప్రతినిధి శాశపు.జోగినాయుడు తోపాటు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సరైన ప్రణాళికతోనే ఉజ్వల భవిత

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : సరైన ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిత ఉంటుందని శ్రీకాకుళం నగరపాలక సంస్థ పబ్లిక్ అండ్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పొగిరి సుగుణాకరరావు అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో (చిలకపాలెం)లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల కు కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో చేరిన విద్యార్థులు నాలుగేళ్ల పాటు శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా సాధించగలరన్నారు. ప్రయోగాత్మక విద్యతో ప్రయోజనం ఉంటుందన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా ముందుకు సాగాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జనరల్ సెక్రటరీ జివి.రమణమూర్తి, యాజమాన్యం ప్రతినిధులు పి. దుర్గా ప్రసాద్ రాజు, దుప్పల వెంకటరావు, డా. ఎస్. శ్రీనివాస రావు, హెచ్ఓడి కె.మధుకుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ స్పెషల్ క్యాంపులను ఈనెల 23 నుండి 27 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు "బాల ఆధార్" లు చేయుట, 5 నుండి 7 సంవత్సరాలు మరియు 15 నుండి 17 సంవత్సరాలు గల వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకోవల్సిందిగా మరియు, గత 10 సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డ్ యందు పేరు, చిరునామా మరియు పుట్టిన తేదీ లలో ఎటువంటి మార్పులు చెయ్యనివారు వారి యొక్క ఒరిజినల్ గుర్తింపు ధృవ పత్రములతో ఆధార్ క్యాంపులలో అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. అందు నిమిత్తం జిల్లా విద్యాశాఖ, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, పిడి ఐసిడిఎస్, పి.డి డి.ఆర్ డి.ఎ, డ్వామా, జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డి.ఆర్ఓ ఎం గణపతి రావు, పి.డి డిఆర్డిఎ కిరణ్ కుమార్, సిఇఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు, గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి వాసుదేవ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు లేప్టాప్‌లు, సెల్ ఫోన్‌లు పంపిణీ

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తీర్చడానికి అవసరమైన సమగ్ర సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు కళాశాలలో డిగ్రీ, పి.జి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులు 8లేప్టాప్స్, 2సెల్ ఫోన్ లు, ఒక ట్రై సైకిల్ జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులతో మాట్లాడుతూ వారు చదువుతున్న కళాశాల తదితర వివరాలపై ఆరా తీశారు. లేప్టాప్‌లో, సెల్‌లలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ఇన్స్టాల్ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి.ఐ నుండి పి.జి వరకు చదువుకున్న, చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు లేప్టాప్ లు కావాలంటే సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, శ్రీకాకుళం కార్యాలయానికి , ఆన్లైన్‌లో, లేక నేరుగా గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ లేప్టాప్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, డిఆర్డిఎ కిరణ్ కుమార్, సి ఇ ఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు కవిత, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

వీధిలైట్లుకు మరమ్మతులు

విశాలాంధ్ర - టెక్కలి : వీధి లైట్లు లేక గత 15 రోజులుగా టెక్కలి మండలం రావివలస గ్రామస్తులు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై జనసేన పార్టీ శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్ధన రెడ్డి పరిస్థితిపై అధికారులకు ఫిర్యాదు చేశారు. దానిపై స్పందించిన అధికారులు మరమ్మత్తులు చేశారు. సుమారుగా 20కి పైగా గ్రామంలో వీధిలైట్లు ను మరమ్మత్తులు చేసి వెలిగించినట్లు తెలిపారు. మరో రెండు మూడు రోజులలో పంచాయతీ మొత్తం వీధి లైట్లు వెలుగుతాయని ఈ సందర్భంగా అనాపాన జనార్ధన రెడ్డి తెలియజేశారు.

చేపల మార్కెట్‌లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

సర్పంచ్‌కు లయన్స్ క్లబ్ ప్రతినిధులు విజ్ఞప్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో చేపలు, కూరగాయల మార్కెట్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకర రావుకు సోమవారం విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ప్రత్యేకంగా పొడి, తడి చెత్తలు వేసేందుకు డ్రమ్ములు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ విషయమై సర్పంచ్, శంకరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రయోగాత్మకంగా మెరుగైన పారిశుద్ధ్యం అందించే పరికరాలు ఏర్పాటు చేసి, చూపిస్తే ఆ పద్ధతిలో పంచాయితీ అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి, కె.సాయిరాం, ఆర్.సి, పూణ్ణ రంగనాథ్, ప్రతినిధులు, కోరాడ చంద్రభూషణగుప్తా, సదాశివుని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిఎల్ఎం విద్యాబోధనలో విద్యకు మరింత పదును

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : టిఎల్ఎం విద్యాబోధనతో విద్యకు మరింత పదిలిపెట్టడం జరుగు తుందని మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నావాడు అన్నారు. సోమవారం సంతబొమ్మాలి ఎంపీ మోడల్ పాఠశాలలో స్థానిక ప్రధానో పాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు ఆధ్వర్యంలో, సప్తాహ శిక్ష కార్యక్రమంలో భాగంగా టిఎల్ఎం విద్యాబోధనలో ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిఎల్ఎం విద్యా విధానంలో అధునాతనమైన పద్ధతులు, మెలుకువలతో విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యా యులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

క్రీడలు జీవితంలో భాగం కావాలి : ప్రముఖ వైద్యులు గొండు గంగాధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : వచ్చే నెల 2, 3, 4 వ తేదీలలో అనంతపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పోటీలను ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ వైద్యులు గొండు గంగాధర్ ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం ఉదయం తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి జీవితంలో భాగం కావాలన్నారు. ఆత్మ రక్షణతో పాటు, క్రమశిక్షణ, పట్టుదల మానసిక ధైర్యం ఏర్పడతాయన్నారు. తైక్వాండో అనేది మరింత ఆత్మ రక్షణకు తోడ్పడే క్రీడ అన్నారు. క్రీడలో బాగా రాణించి మంచి స్థాయికి వెళ్ళాలని క్రీడాకారులను ఆశీర్వదించారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలకు 120 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. జిల్లా స్థాయి పోటీలు లో విజేతలుగా నిలిచిన వారిని, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి అనంతపురం లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. అలాగే జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మాన కృష్ణ దాస్, మెంటాడ సాంబమూర్తి, ముఖ్యసలహాదారు పి సుందర్రావు మాస్టారు జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు నిర్వహించిన సంఘ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. న్యూ ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి హెచ్ వేణుగోపాల రావు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పోటోలు నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కారే సంజీవ్ కుమార్, డాక్టర్ శిరీష, డాక్టర్ ఢిల్లేశ్వర్ రావు, వుషు అసోసియేషన్ కార్యదర్శి రెడ్డి శివ, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగి నాయుడు, ఎస్వీ సత్యప్రసాద్, గజల్ వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రిమ్స్ ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కారే సంజీవ్ కుమార్, గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగి నాయుడు చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

అవార్డులకు ఎంపిక

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : తెలంగాణాలో బోనాల ఉత్సవాలు సందర్భంగా నృత్యమాల నాట్య కళ వెల్ఫర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సిరి ఆర్ట్ అకాడమీ నిర్వహణలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా లెవెల్ డాన్స్ ఉత్సవాలు-2024కు స్థానిక శ్రీ స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం కళాకారులకు ఆహ్వానం అందింది. హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా జరిగే నాట్యమయూరి, జ్ఞాన సరస్వతి అవార్డుల కార్యక్రమంలో కూచిపూడి, భరతనాట్యం, జానపదం, పేరని ఆంధ్ర నాట్యం, సంగీతం తదితర కళా విభాగాల ప్రదర్శనలు చేపట్టనుండగా, కూచిపూడి నాట్య ప్రదర్శనకు శ్రీ స్వేచ్ఛ నృత్య తరంగిణి నాట్య కళాకారుల బృందం జూనియర్ విభాగంలో నాట్య మయూరి అవార్డులకు ఎంపికైందని అకాడమీ అధ్యక్షులు కె. గోవింద్ తెలిపారు. అకాడమీకి చెందిన నాట్య కళాకారులు బి.యశ్విత. పి.శరణ్య. ఈ. సంజన. సి.హెచ్ భూమిక. ఎస్.లావణ్య. బి.అనుశ్రీలు జూలై 24 బుధవారం నాటి నాట్య ప్రదర్శనలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అవార్డులకు ఎంపికైన కళాకారులకు నాట్య గురువు మంగి దివ్య, అకాడమీ అధ్యక్షులు కె.గోవిందరావు, కోశాధికారి మంగి దాలమ్మ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే సతీమణి స్వాతి శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నీటి ముంపునకు గురైన పంటపొలాల గురించి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ కోరారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట పొలాలు నీటిముంపునకు గురైన నేపథ్యంలో స్వాతి శంకర్ ఆధ్వర్యంలో వ్యవసాయ ధికారులు, శాస్త్రవేత్తల బృందం సోమవారం పర్యటించింది. గార మండలం అంపోలు పరిధిలోనూ, గ్రామీణ మండలం కిష్టప్పపేట గ్రామంలోనూ రైతులతో కలసి పర్యటించిన వారు నీట మునిగిన పంట పొలాలను సందర్శించి పరిశీలన చేపట్టారు. రైతులు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా స్వాతి శంకర్ మాట్లాడుతూ రైతులకు భరోసా కల్పించారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నీట మునిగిందని, అయితే ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రభుత్వం అన్నివిధాలా రైతాంగానికి అండగా ఉంటుందని, శాస్త్రవేత్తల సూచనలు పాటించి నష్టాన్ని నివారించుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో స్వాతి శంకర్ వెంట వ్యవసాయ శాఖ ఏ.డి., గార వ్యవసాయధికారి, ఆమదాల వలస కృషి విజ్ఞాన కేంద్రం, రాగోలు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని సిలగం గ్రామానికి చెందిన కాళ్ళ తాతయ్య ప్రమాదవసత్తు రెండు కాళ్లకు తీవ్ర గాయలై ప్రస్తుతం చికిత్స తీసుకుంటూ కోలుకుంటున్నారు. ఈ మేరకు సోమవారం వైఎస్ఆర్సిపి నాయకులు సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ప్రమాద బాధితుడు తాతయ్యకు పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిటి మండలం ఎంపీపీ ప్రతినిధి, వైసిపి మండల కన్వీనర్ కడియాల ప్రకాష్,కౌన్సిలర్ బచ్చు జగన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సల్ల దేవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అందించాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, సిఈఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ముందుగా జిల్లాలో గత నాలుగు రోజులనుండి పడిన భారీ వర్షాలకు శాఖల వారీగా ఏర్పడిన నష్టాలపై సంబంధిత శాఖలైన వ్యవసాయ, మత్స్య, రహదారులు భవనాలు, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆరా తీశారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, డ్వామా పి.డి చిట్టి రాజు, డిసిహెచ్ఎస్ డా.రాజ్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఎస్పీ మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలసత్వం లేకుండా చట్ట ప్రకారం తక్షణ చర్యలు చేపట్టి బాధి తులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి దిశ నిర్దేశాలు చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రజలు నుంచి 55 పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు అదేశించారు. ఈ క్రమంలో అదనపు ఎస్పీలు జి ప్రేమ్ కాజల్, వి.ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.

గ్రామ సేవకుల ఉద్యోగాలను దళితులకే ఇవ్వాలి

డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గ్రామ సేవకుల (తలయారీ) ఉద్యోగాలను దళితుల తోనే భర్తీ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీ కోసం)లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి గ్రామ సహాయకులుగా దళితులు ఉండే వారని, రెవెన్యూ అధి కారులకు సహాయకులుగా అంటూ ప్రభుత్వ సూచనలు గ్రామాల్లో దండోరా వేస్తూ సేవకులుగా ఉండే వారని అన్నారు. ఇప్పుడు వారి స్థానం లో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వి ఆర్ ఎ) గా పిలుస్తున్నారన్నారు. గతం లో కారుణ్య నియామకాల తో భర్తీ చేసే వారని తరువాత ఈ పోస్టులకు నోటిఫికేషన్ వేసి అన్ని కులాల వారికి అవకాశం కల్పించడం తో దళితులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో 2014 తరువాత విఆర్ఏ పోస్టుల నియామకాలు లేవని అప్పటి నుంచి ఖాళీ గా ఉన్న ఈ పోస్టులను దళితుల తోనే నియామకం చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ జామాన రామారావు పాల్గొన్నారు.

సామాజిక ప్రభుత్వ వైద్యశాలకు జనరేటర్ మంజూరు చేయండి

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం బుడితి సామాజిక ప్రభుత్వ వైద్యశాలకు జనరేటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయి నుండి వంద పడకల సామాజిక వైద్యశాల స్థాయికి పెరిగినా అత్యవసర సర్వీసులు సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడేటప్పుడు రోగులు అనేక ఇబ్బందులు పడు తున్నారని పలువు రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని వైద్యశాల స్థాయి పెంచినప్పటికీ కనీసమౌలిక సదుపాయాలు కల్పించకపోవడం తోపాటు జనరేటర్ లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు అంటున్నారు. గతంలో పాలకులు అనేకసార్లు పరిశీలించి జనరేటర్ ఏర్పాటుకు హామీలు ఇచ్చారేతప్ప అమలు చేయలేదని స్థానికులు వాపోతున్నారు. ఎప్పటికైనా జనరేటర్ ఏర్పాటు చేసి ఇక్కడ మెరుగైన వైద్య సేవలు అందేందుకు పాలకుల సహకరించాలని స్థానికులు కోరారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగివుండాలి



విశాలాంధ్ర - టెక్కలి : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం పై తప్పనిసరిగా అవగాహన కలిగివుండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్ హెచ్ ఆర్ తేజ చక్రవర్తి మల్ల తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం టెక్కలి పట్టణం లోని ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద మరియు ఆది ఆంధ్ర వీధి కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగివుండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిభందనలు పాటించాలని సూచించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డివి వివేకానంద, ప్యానెల్ న్యాయ వాదులు ఎం.గోవింద్, పి మధుబాబు, ఇతర న్యాయవాదులు పి ఆనందరావు, ఐ.మల్లేసు, డి.ధర్మరావు, టెక్కలి టౌన్ సీఐ పి పైడయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మందలించారని ఐటీఐ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని పొన్నాడ పంచాయతీ పంచిరెడ్డిపేటకు గో చెందిన చదువుల సాయికుమార్ (17) తల్లిదండ్రులు మందలించారన్న కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన తర్వాత సాయికుమార్ శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు ఐటీఐలో చేరాడు. అయినప్పటికీ క్లాసులకు సక్రమంగా వెళ్లక, సరిగా చదవకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో సాయుకుమార్ ముద్దాడపేటలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చి ఈ నెల 12న ఫ్యాన్‌కు తాడు బిగించి ఉరివేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు శ్రీకాకుళం లోని సర్వజనాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. మృతుని తల్లి కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్పి ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. మృతుడి తల ఛిద్రం కావడంతో గుర్తుపట్టలేని విధంగా ఉందని అన్నారు. మృతుని ఎడమ చేతి పైన అమ్మానాన్న అని రాసి ఉందని, నీలం రంగు షర్టు, ముదురు నీలం రంగు ప్యాంటు ధరించినట్లు పేర్కొన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వాళ్ళు ఈ కింది ఫోన్ నెంబర్ 9493474582 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

ఏపీ ఈఏపీ సెట్ తుది కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన ఏపీ ఈఏపీ తుది కౌన్సెలింగ్ విడుదలైనట్టు శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, సహాయ కేంద్రం కోఆర్డినేటర్ జి.దామోదరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వ తేదీ లోగా ఆన్ లైన్ లో కౌన్సెలింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికేట్ల పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఈ నెల 24 నుంచి 26వ తేదీ లోగా కళాశాలలు, బ్రాంచ్‌ల కోసం ఆప్షన్లు నమోదు చేయాలన్నారు. తొలి విడత కౌన్సెలింగ్ నకు హాజరైన విద్యార్థులు కూడా మెరుగైన కళాశాలలు, బ్రాంచ్ ల కోసం మరోసారి ఆప్షన్లు నమోదు చేసుకో వచ్చున్నారు. ఈ నెల 27న ఆప్షన్లను మార్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. సీట్ల కేటాయింపు వివరాలను ఈ నెల 30న కన్వీనర్ ప్రకటిస్తారని చెప్పారు. తుది విడత కౌన్సెలింగ్ లో సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 31 నుంచి వచ్చే నెల 3వ తేదీలోగా ఆయా కళాశాలల్లో రిపోర్ట్ కావాలన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మండలం, మున్సిపాలిటీ పరిధిలో సుమారు ఆరు వేల మంది రైతులు ఉన్నారని, వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన అన్నదాత సుఖీభవ లబ్ధి రావడం లేదని మండల పరిషత్ అధ్యక్షురాలు బోర పుష్ప ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇక్కడి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలిని ఆమె కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల వ్యవసాయాధికారి టి. భార్గవికి సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్, 9వ వార్డ్ కౌన్సిలర్ బచ్చు జగన్, మాజీ ఎమ్పీపి కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యా, సర్పంచ్ కారింగి త్రినాథ్, సల్ల దేవరాజు తదితరులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటుతున్న రైతులకు వర్తించాల్సిన రైతు భరోసా ఇవ్వలేదని అన్నారు. తక్షణం రైతులను ఆదోకోవాలని డిమాండ్ చేసారు.

ఉత్సాహంగా విద్యా వారోత్సవాలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్ర విద్యా కమీషన్ ఆదేశాలతో మండలం, మున్సిపాలిటీల్లోని పలు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. శిక్షా సప్తాహక్‌లో భాగంగా వారం రోజుల పాటు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల సృజనాత్మకత వెలుగులోకి తీసుకువచ్చే అవకాశం కల్పుతుందని కొళిగాం జెడ్పీ పాఠశాల హెచ్.ఎం. నరేంద్రనాథ్ పట్నాయిక్ అన్నారు. ఉపాధ్యా యులతో పాటు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

ట్రాక్టర్ల ట్రాఫిక్‌తో ప్రజలకు భయం భయం

విశాలాంధ్ర - టెక్కలి : తొలిసూరుపల్లి రహదారిలో ట్రాక్టర్ల ట్రాఫిక్ స్థానిక ఇసుక ర్యాంపు నుండి తోలుసూరుపల్లి మీదుగా చింతల గార, భగవాన్ పురం వరకు ఇసుక కోసం ట్రాక్టర్లు ఇరువైపులా పార్కింగ్ చేసి 15 రోజులు గడుస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహనాలు నిలిపివేయడం వలన స్థానికులు విద్యార్థులు వాహన చోదకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు మరియు విధులకు హాజరయ్యే ఉద్యోగులు ట్రాఫిక్ లో ఇరుక్కుని చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. ఈ సమస్య కోసం ఎవరికి విన్నవించినా పరిష్కారం దొరకడం లేదు. ఇష్టారాజ్యంగా చిన్నపిల్లలు కూడా ట్రాక్టర్లను తోలుతూ భయాందోళనకు గురి చేస్తున్నారు. ఏ సమయానికి ఏం జరుగును అని స్థానికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దయచేసి ఈ మార్గంలో ట్రాఫిక్ లేకుండా చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

ఘనంగా ఛత్తీస్ ఘడ్ తెలుగు మహా సంఘం వార్షికోత్సవం

విశాలాంధ్ర - పలాస : ఛత్తీస్ ఘడ్ తెలుగు మహా సంఘం వార్షిక సమావేశం రాయపూర్ లో సోమవారం గ్రాండ్ రాజ పుతానా హెూటల్ లో మహా సంఘం అధ్యక్షుడు జి స్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రుద్ర మూర్తి మాట్లాడుతూ మహా సంఘం అవిభక్త మధ్య ప్రదేశ్ రాష్ట్రం రాజధాని భోపాల్ లో 90వ దశకం లో ఏర్పాటు చేయడమైనదని, మహా సంఘం అధ్వర్యంలో మధ్య ప్రదేశ్ రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ తెలుగు మహా సభలు భిలాయిలో జరిగాయని అలాగే భోపాల్,రాయపూర్ లలో సాంస్కృతిక సభలు జరిగాయన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2000 డిసెంబర్ లో ఛత్తీస్ ఘడ్ తెలుగు మహా సంఘం అస్థిత్వం లోకి వచ్చిన తర్వాత 2015 ప్రథమ ఛత్తీస్ ఘడ్ తెలుగు మహా సభలు భిలాయిలో ఏర్పాటు చేయడమైనదన్నారు. అనంతరం జరిగిన వార్షిక ఎన్నికల్లో ఆర్ మురళిని మహా సంఘం అధ్యక్షుడుగా, బైపల్లి తులసీ రావును ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా బిలాస్ పూర్‌కు చెందిన వారిని ఎన్నుకున్నారు. కార్యవర్గం లో మిగిలిన పదాధి కారులను రానున్న సమావేశంలో ఎన్నుకుంటారని రుద్ర మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో తెలుగు వెల్ఫేర్ సొసైటీ రాయపూర్ అధ్యక్షుడు టీ.గోపి, కార్యదర్శి కె.సత్యబాబు, ఆంధ్రా అసోసియేషన్ రాయిపూర్ అధ్యక్షుడు జి.స్వామి, ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాస రెడ్డి మరియు ఎం.శ్రీనివాస రావు, అమిత్ నాయుడు, ఆంధ్ర బ్రాహ్మణ సమాజం, రాయపూర్ అధ్యక్షుడు ఆర్.మురళి మరియు ఎ.కె.శ్రీనివాసమూర్తి, డి.నాగేశ్వర రావు, శృతి లయ సంగీత సమితి అధినేత ఆర్.జి.రావు, భిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షుడు బర్రి జోగారావు, ఛత్తీస్ గడ్ తెలగాలు సమాజం రాయిపూర్ అధ్యక్షుడు భీమారావు మరియు డి.డి.కిరణ్, ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి సి హెచ్ శ్రీనివాస్, ఛత్తీస్ గఢ్ అగ్నికుల క్షత్రియ సంఘం, రాయపూర్ అధ్యక్షుడు టి.ధనరాజు మరియు ఎం.సీతారాం, అచ్యుతాంధ్ర సేవా సమితి అధ్యక్షుడు బైపల్లి తులసీ రావు, బస్తర్ జిల్లా ఆంధ్ర సంఘం జగదల్పూర్ అధ్యక్షుడు కె.సుబ్బారావు, ప్రజా సేవా సమితి ప్రతినిధి కె.రాజు, ఆంధ్ర సమాజ్ బిలాస్ పూర్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు భిలాయి బ్రిగేడ్స్ సోషల్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ చైతన్య, బైపల్లి యువజన సేవా సంఘం భిలాయి సలహాదారుడు మొరిపల్లి ధర్మా రావు, సిగలపుట్టుగ గ్రామ సేవా సంఘం భిలాయి అధ్యక్షుడు మద్దు జానకి రావు, ఎస్.గణేష్, పి.ఆదినారాయణ, కృష్ణారావు, బి.లక్ష్మణరావు, ఎ.శ్రీనివాసరావు, బి.రామస్వామి, సి.హెచ్.వి.సుబ్బారావు, టి.హేమంత్ కుమార్, కె.శివశంకర రావు, డి.ఈశ్వరరావు, టి.అనంతరావు, ఎస్.జగదేశ్వరరావు లు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధి కారిలకు నైతికంగా, భౌతికంగా, ఆర్థికంగా అన్ని విధాలా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో అభ్యుదయ ఆంధ్ర హైస్కూలు పురేన ప్రిన్సిపాల్ మొరిపల్లి బాబూరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

వరద ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర - కూనవరం : గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూనవరం మండల ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. 2022 వరదల సమయంలో సర్వస్వం కోల్పో వడంతో వరదల భయంతో ఆందోళన చెందుతున్నారు. కాగా సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కూనవరంలో ముంపు గ్రామాలలో పర్యటించారు బాధితులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వైద్యం ఆహారం సకాలంలో అందించేందుకు అన్ని సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శబరి గోదావరి ఉధృతి ఎక్కువ అవ్వడంతో కూనవరం ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఇదే విషయంపై కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ కలెక్టర్ కు సమస్యలను వివరించారు. ప్రతీ కుటుంబానికి నిత్యావసర సరుకులు, రేషన్, టార్పలిన్స్ ఇవ్వాలని, బఫర్ స్టాక్ ముందస్తుగా ఏర్పాటు చేయాలని హేమంత్ కలక్టర్ నీ కోరారు. పునరావాస కేంద్రాల వద్ద మంచినీటి సదుపాయం, మొబైల్ బాత్రూమ్స్ ఏర్పాటు చేసి ముంపు ప్రాంత వాసులకు అన్ని విధాలుగా సహాయం చేసి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్ పునరావాస కేంద్రాల్లో ఉన్న నిర్వాసితులకు అన్ని విధాలుగా అధికారులు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కరరావు గడ్డిపాటి ప్రసాద్ హెచ్ రాము వైస్ ఎంపీపీ బందారు సాంబ శివరావు, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతాలలో జామాల్ ఖాన్ పర్యటన



విశాలాంధ్ర - ఎటపాక : వరద ముంపు ప్రాంతాలైనా చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలంలో బాగంగా నెల్లిపాక లోగోదావరీ వరదను టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్, టీడీపి నాయకులు, ఆయుర్వేద వైద్యులు జామాల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్ల ఒడుతూ లోతట్టుప్రాంతాల వారు వరదలపై అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి నిత్యవస సరుకులు, బియ్యం, కొవ్వొత్తులు అధికారులు, ఏర్పాట్లు చేశారని, స్థానిక సర్పంచులు, పోలీసు అధికారులు, అరోగ్య సిబ్బంది అందుబాటులొ ఉండి ముంపు బాధితులకు అండగా ఉండి సహకారం అందించాలన్నారు. వరద ముప్పు పొంచివున్నందున, ఎప్పటికప్పుడు అదికారులు ఇచ్చే సమాచారాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ముంపు వాసులని ఆదుకునేందుకు మన నియోజవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి అందుబాటులొ ఉంటారని, ప్రభుత్వం గోదావరి ముంపు వాసూలని ఆదుకుంటుందని, గోదావరీ వరదలకు భయభ్రాంతులకు గురికావద్దని పేర్కొన్నారు.

ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్

వైస్ ఛైర్మెన్‌గా పరిశిక అప్పన్నబాబు

విశాలాంధ్ర - గంగవరం : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ గా నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక అప్పన్న బాబు రెండవసారి ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో జిరిగిన ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటరినేరియన్స్ ఫెడరేషన్ ఎన్నికలలో అల్లూరి సీతా రామరాజు జిల్లా గంగవరం మండలం నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాలలో జూనియర్ వెటర్నరీ అధికారి గా పని చేయుచున్న పరిశిక. అప్పన్నబాబు ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముందుగా గిరిజనుడైన నాకు గిరిజన ప్రాంతంలో మూగజీవాలకు సేవ చేసుకొనే అవకాశం కల్పించించిన అధికారులకు, గిరిజన ప్రాంత ప్రజలందరికి ఋణపడి ఉంటానని నాపై నమ్మకంతో నన్ను ఈ పదవికి ఎంపిక చేసిన సంఘ ఛైర్మెన్కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సహచర సిబ్బంది సహకారంతో ఆదికారుల సమన్వయం తో ఉద్యగుల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

బండిపై మృతదేహంతో 5 కిలోమీటర్లు పయనం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో మిరియాలవీదికి చెందిన కుంజం అన్నపూర్ణ అనారోగ్యంతో జడ్డంగి పిహెచ్సి వచ్చి వైద్యం పొందుతూ మరణించింది. అయితే ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి చేరేందుకు పిహెచ్సిలో ఎటువంటి వాహనాలు లేకపోవడంతో విషయం తెలుసుకున్న జడ్డంగి లారీ ఓనర్స్ యూనియన్ నాయకుడు గణజాల మల్లిఖార్జున్ అంబులెన్స్ కోసం ప్రయత్నించి, చివరకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆమె గ్రామానికి మృతదేహాన్నీ ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు,తీవ్ర వర్షంలో ఈ దృశ్యం చూపరులను కలచి వేసింది, విషయం తెలుసుకున్న రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షుడు గణజాల తాతారావు జిల్లా కలెక్టర్‌కి విషయం తెలియజేసి, అంబులెన్సు రిపేరులో ఉండడంవలన అత్యవసర సేవలు అందక సుమారు 30 గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అంబులెన్స్‌ను పునరుద్ధరించాలని, అలాగే ఏజెన్సీ ప్రాంతంలో అన్ని పిహెచ్సిలో వైద్యసేవలు, ఆంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు.

కూలీ డబ్బులు చెల్లించాలి

విశాలాంధ్ర - సీలేరు : తమకు కూలీ డబ్బులు చెల్లించాలంటూ జీకేవీధి మండలం అమ్మవారి దారకొండ ఉపాధి హామీ కూలీలు వేడుకుంటున్నారు. గత ఆరు వారాల నుంచి పనులు చేసినప్పటికీ డబ్బులు అందటం లేదని అధికారులు అడిగితే మూడు రోజుల్లో మీ అకౌంట్‌లో డబ్బులు పడతాయని అంటున్నారే తప్ప ఇప్పటికీ తమ అకౌంట్‌లో నగదు జమా కాలేదని గ్రామస్థులు అంటున్నారు. వర్షాలు కురుస్తునందువల్ల కూలీ పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. తక్షణమై కూలీ డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు.

శాకాంబరి దేవిగా అమ్మవారు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవాల యంలో శ్రీ పెద్దమ్మ వారుకి, చదురుగుడి పోలమాంబ అమ్మవారికి, వనం గుడి శ్రీ పోలమాంబ అమ్మవార్లకు ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శాకాంబరి ఉత్సవము అనగా వివిధ రకాల కూరగాయలు పళ్ళు వగైరాలతో అలంకరించి వైభవంగా జరుపబడును. కావున భక్తులు యావన్మంది విచ్చేసి శ్రీ శాఖాంబరి దేవిగా పూజలందుకుంటున్న శ్రీ అమ్మవార్లకు దర్శించి అమ్మవారి ప్రసాదం స్వీకరించి.. అనుగ్రహం పొందుతారని ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ తెలియపరిచారు.

వసప గోడౌన్స్‌లో హమాలీలు నిరసనలు... పాత వారిని తొలగించవద్దు

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం వసపలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో కొన్నేళ్లుగా పని చేస్తున్న హమా లీలును తొలగిస్తున్న రంటూ కొందరు హమాలీలు నిరాశలు టెలొపారు సోమ వారం నిరసన దీక్షలు చేపట్టారు ఇంత వరకు పని చేస్తూన్న వారిలో కొందరిని తొలగించడం ఏమిటని హమాలిల సంఘ నాయకులు ప్రశ్నిస్తున్నారు కాగా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా. కొత్తూరు సీఐ వేణుగోపాల్ రావు నిరాశ కారులతో చర్చలు జరిపారు గిడ్డంగుల మేనజర్ శ్రీదేవి తో సీఐ మాట్లాడారు

మాకివలస రోడ్డుకు మోక్షం ఎప్పుడు... ప్రజలు ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం మాకివలస పర్లాం గ్రామాలకు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా తయారయింది. గత ప్రభుత్వ కాలంలో ఈ రహదారిని పూర్తిగా విస్మరించడం దానితో ఇసుక ర్యాంపు నుండి భారీ వాహనాలు ప్రయాణం సాగించడం మరింత దారుణంగా మారింది. చెరువులు తలపించే విధంగా రహదారిపై నీరు పుష్కలంగా కనిపిస్తుంది. రహదారిపై ప్రయాణం చేసేందుకు ఐదు గ్రామాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయించి తర్వాత పక్క రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాత్రి వేళలో అత్యవసర సమయంలో గ్రామాలు దాటుటకు భయాందోళనకు గురవుతున్నట్లు ఆవేదన చెందుతున్నారు.